# దారితప్పిన బాటసారి!

రచన :

* శ్రీ బెలగాం భీమేశ్వరరావు *

పెద్దపెద్ద అంగలు వేసుకొంటూ సూర్యం ఇంట్లో ప్రవేశించాడు.

అప్పటి వరకు సూర్యం నడవడిపై చర్చ చేస్తున్న అతని తల్లి శాంతమ్మ, అక్క సుగుణ అతడిని చూసి చప్పున సంభాషణను ఆపివేశారు.

వారిద్దరివైపు చూసి ముఖం చిట్లించుకొని గబగబ పెరటి బావి వద్దకు వెళ్ళాడు సూర్యం కాళ్ళు చేతులు కడుక్కోడానికి.

అక్కడనుండి తిరిగి వచ్చి, కాళ్ళు చేతులు తుండు గుడ్డతో తుడుచుకొంటున్న సూర్యాన్ని సుగుణ నిలదీసి అడిగింది 'మధ్యాహ్నం రెండుకేనా పరీక్ష?!' అని.

'ఏమో?!' తుండు గుడ్డ మంచానికి గిరివాటు వేస్తూ అన్నాడు సూర్యం. పూర్తి నిర్లక్ష్యం సమాధానంలో చోటు చేసుకొంది.

లోలోపల పొంగుకొస్తున్న కోపాన్ని నిగ్రహించుకొంటూ, 'నీ తోటి వాళ్ళు పరీక్షలని పుస్తకాలు వదలకుండా ప్రిపేర్ అవుతూవుంటే మార్నింగ్ షోకి వెళ్ళడానికి నీ మనస్సెలా ఒప్పింది? నీకు నువ్వే ఆలోచించి చూడు, నీవు చేసేపని ఎంత చిన్నగా వుందో?!' సాధ్యమయినంత గంభీరం సుగుణ గొంతులో చోటు చేసుకొంది.



For Effeciant, Economic And Troble Free Service Insist on

ANNAPOORNA

PRODUCTS

For

- ELECTRIC MOTORS
- MOTOR PUMPSETS
- MONO BLOCKS
- RELT DRIVEN PUMPS




MOTOR

Jet Pumps

Singal phase Domestic Mono Blocks

&

Quality graded gray Iron Costings.

Mfgrs.

PHONE: 26485

Jayalakshmi Enterprises

Tiruchy Road,

COIMBATORE - 641 005.

'నా మట్టుకు నాకేమీ అనిపించ లేదు. సినిమా అంతా హాయిగా చూసి వచ్చేయగలిగాను వెకిలిగా సూర్యంనవ్వు.

'ఛీ! సిగ్గులేదూ ఆ మాటనడానికి! పైగా నవ్వుకూడా' సుగుణ విసుగుకొంది.

'భలే, నాకెందుకు సిగ్గు?! నేనేం ఆడపిల్లనా?!'

'ఆడపిల్లే సిగ్గుపడాలని ఎక్కడా రాసిపెట్టలేదు. చేసే పనులు నలుగురున్నా అసహ్యించుకొనే వయ్యేటప్పుడు ఆడదైనా మగాడైనా సిగ్గుపడాల్సిందే!'

'నాకు ఎవరి మెప్పుకోలు అక్కరలేదు!'

'అక్కరలేదే అనుకో. అది నీ యిష్టం! నీ బ్రతుకు కోసమైనా నువ్వు జాగ్రత్త పడాలా వద్దా?'

'బ్రతుకు గూర్చి నువ్వేమీ కంగారు పడకు! నేను నీ కెప్పుడూ బరువును కాను!'


'నువ్వునాకు బరువౌతావని యిప్పుడెవరన్నారూ?! అల్పబుద్ధివాడికి అన్నీ స్వల్పమైన ఆలోచనలే వుంటాయి'

'అబ్బోయ్! అభినవ వేమనగారు సుగుణమ్మగా అవతరించారన్న మాట' వేళాకోళం ప్రతిధ్వనించింది సూర్యం గొంతులో.

'నేననేది నీకు వేళాకోళంగానే వుంటుంది. నా మీద నీకు పిసరంత గౌరవభావం లేకపోయినా నీపై మాత్రం నాకభిమాన మింకా చావలేదు'

'అభిమానం చావలేదు కాబట్టే నన్నస్తమానం మాటల్తో చంపుతుంటావ్!

కోపంతో మండిపోతూ, 'సూర్యం!' అని

గావు కేక వేసింది సుగుణ.

సూర్యమేమీ చలించలేదు. 'ఛీ' అన్నాడు చీదరించుకొంటూ.

సుగుణ హృదయం బాధపడింది. 'తమ్ముడూ! ఈ అక్కనంతవరకే అర్థం చేసుకొన్నావా? నిన్ను హింసించి ఆనందించడానికి నేనేమీ రాక్షసిని కాను. పనికిమాలిన వెధవలతో యింటిని ఒంటిని గుల్ల చేసే అలవాట్లతో నువ్వు తిరుగుతూ వుంటే అక్కగా నిన్ను మందలించలేకుండా వుండలేక పోతున్నాను. అంతేకాని నువ్వు నాకు శత్రువ్వి కావు' అని సూర్యంకి దగ్గరగా జరుగుతూ అనునయించబోయింది ఆమె. అతడు ఆమె స్పర్శ యిష్టం కానట్టు దూరంగా జరిగాడు.

సుగుణ అహం దెబ్బతింది. ఆమె దాదాపు అరిచినట్లే అంది 'రెండు కావస్తోంది. వేగంగా భోంచేసి పరీక్ష రాయడానికి వెళ్ళు!' అని.

సూర్యం మండిపడిపోతూ, 'వెళ్ళను! వెళ్ళను! వెళ్ళను!' అని అరచి అక్క మనస్సుకు బాధ కలిగించాలన్న తలంపుతో నువ్వు మనిషివే అయ్యుంటే నాతో మరి మాట్లాడకు!' అని అన్నాడు.

గిరున వెనక్కి తిరిగి నిశ్చేష్టురాలై వున్న తల్లికి, 'ఇంకా వడ్డించలేదా!' అని హూంకరించాడు.

శాంతమ్మ త్రుళ్ళిపడింది. ఉప్పెనలా వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగుకొంటూ వంటింటివైపు భారంగా అడుగులు వేసింది.

సుగుణకు అక్కడింకా వుండడానికి మనస్కరించలేదు. గడప దిగబోతూ 'తమ్ముడూ, నువ్వు చెప్పినట్లు మరి నీతో మాట్లాడనులే. కాని నా [illegible]


## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్స్. ఎ. హబీబిర్ రహూమాన్ అండ్ సన్సు గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు, అనేక ఇంటర్నేషనల్ ఫెయిర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లీప్‌జిగ్ ఫైర్) స్వీడన్ బెల్జియం సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలుగల సిగరెట్ పెట్టెవంటి పాకెట్తో క్రొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదని నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

ఎవరయితే ప్రాణమిత్రులుగా నీవు తలపోస్తున్నావో వాళ్ళెవరూ నీ వద్ద డబ్బుండని సమయంలో నీ కగపడరు. నిన్ను కాపుకాచే అల వాళ్లు నీ పతనాన్ని చూడ గాని. నీ దాపు నాన్న గారు పోయాక అమ్మ నీ మీదే అన్ని ఆశలను పెంచుకొంది. శేష జీవితాన్ని నీ నీడలో చల్లగా గడపాలని ఆశపడ్డాది. కాని ఆమె ఆశలన్నీ వమ్ముచేశావ్. ఆమెను మానసికంగా కృంగదీశావ్. ఇప్పింకా చిన్న కుర్రవాడవేమీ కావు; దండించి దారిపెట్టటానికి. జ్ఞానం తెచ్చుకో. నూరేళ్ళ జీవితం నీ ముందుంది!' హెచ్చరిక చేసి అదే వీధి చివర్లోవున్న తనయింటి వైపు చరచరా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది.

ఆ సంఘటన జరిగిన మూడు రోజులకే సూర్యం పార్వతీపురం నుండి పరారయ్యాడు.

♦ ♦ ♦


రైలు విజయనగరం స్టేషన్ సమాగమంలో ఎక్కడికో ప్రయాణాలు చేస్తున్న హడావిడికి సూర్యం జ్ఞాపకాలకు అడ్డుకట్ట పడింది.

ఆలోచనల నుండి తేరుకొనేటప్పటికి తన ప్రక్క ఖాళీసీట్లో ఒక యువకుడు వచ్చి కూర్చోవడం గమనించాడు. బ్రీఫ్ కేస్ నుండి వారపత్రిక బయటకు తీసి ఆ యువకుడు సూర్యాన్ని, 'మిస్టర్, ఎంతవరకు ప్రయాణం?' అని అడిగాడు.

సూర్యం అతన్ని చూసి స్ఫురణకేదో వచ్చినట్టు 'మీది పార్వతీపురం గదూ' అని తటపటాయించాడు.

'ఒకప్పుడక్కడుండేవారం ప్రస్తుతానికి మాత్రం అక్కడ లేము' సూర్యాన్ని చూస్తూ టక్కున ఆగిపోయాడు.

క్షణాలు దొర్లుతున్నాయి. చూపులు మరల్చుకోలేదెవరూ. ఇద్దర్లోను జ్ఞాపకాల సంఘర్షణ సంశయాలు పటాపంచలయ్యాయి మరు క్షణంలో పేరుపెట్టి పిల్చుకొని ఒకరినొకరు




బనియను తయారీలలో
మాదొక ప్రత్యేకత

అందుకే...

"టిప్ టాప్ బనియన్లు"

నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.

"టిప్ టాప్"

బనియన్లు కొని ధరించి ఆనందించడి.


: తయారించువారు :

Tip Top Hosiery Mfrs.,

35-28, Dharapuram Road,

TIRUPUR - 638 604.

చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము!




# నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టమైన ప్రసిద్ధి చెందినది
అన్ని విధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును

: తయారించువారు :

Phone No. 27468

## Novel Diamond Works

WEST RANI STREET, :: TIRUCHIRAPALLI - 620 008.

ఆలింగనం చేసుకొన్నారు. ఎనిమిదేళ్ళ క్రితం కలుసుకొన్న ఆ యిద్దరూను.

అంతలో రైలు స్టేషన్ నుండి బయలు దేరింది. దూరంగా వున్న కొండలు మంచువల్ల అస్పష్టంగా కనిపిస్తున్నాయి. క్రమక్రమంగా చీకటి పడుతోంది. అప్పటి వరకు కంపార్ట్‌మెంట్‌లో వెలుగుతూ ఆరుతూ ఉన్న లైట్లు స్థిరంగా వెలగనారంభించాయి. ప్రయాణంలో మిత్రుడను కలుసుకొన్నందుకు సూర్యం హృదయం సంతోషంతో పరవళ్ళు త్రొక్కుతోంది. చలిగాలి కొట్టకుండా కిటికీ అద్దాన్ని కొంచెం క్రిందికి దించుతూ, "రామం! నా గురించేకదూ ఆలోచిస్తున్నావ్' అని అడిగాడు సూర్యం.

'ఔను' అన్నాడు రామం.

మళ్ళీ యిద్దరి మధ్య మౌనం.

'మీరందరూ నేను చనిపోయాననే అనుకున్నారు కదూ' మౌనాన్ని భంగపరుస్తూ అన్నాడు సూర్యం.

'మా సంగతి విడిచిపెట్టు. మీ అమ్మగారు అక్కగారు మాత్రం నీ గురించి కీడును ఎన్నడూ శంకించలేదు'

సూర్యం ముఖం సంతోషంతో విప్పారింది. 'ఆ ఇద్దరు దేవతలు! అందుకే వాళ్ళ హృదయాల్లో చిరంజీవిగా వుండగలిగాను' అని అన్నాడు. కాస్సేపయ్యాక ఏదో స్ఫురించిన వాడై 'మా అమ్మ అక్కల క్షేమం నీకు తెలుసా?' అని అడిగాడు.

'సారీ సూర్యం! నాకు తెలియదు. మా నాన్నగారికి విజయనగరం ట్రాన్స్‌ఫరై మూడేళ్ళయింది. అప్పటి నుంచి పార్వతీపురం వెళ్ళలేదు. ఈ మధ్యనే నాకు భిలాయ్‌లో ఉద్యోగమయింది. అందువల్ల పార్వతీపురం,

మా తయారింపులు :— Phone: 22465

♦ డాక్టర్, ♦ ఏర్ కూల్,
♦ గోల్డ్ విన్, ♦ లైఫ్,
♦ జిప్ టాప్, ♦ ఐరెట్.

Regd No. 396682

♦ టర్కీ-నిట్టింగ్స్ ♦
లక్ష్మీనగర్, తిరుపూర్-2.

వెళ్ళడానికి మరి వీలు చిక్కలేదు'.

'భగవాన్! మా అమ్మ అక్కలిద్దరు క్షేమంగా వుండాలి!' మనసులో దేవుణ్ణి ప్రార్థించాడు సూర్యం.

రైలు పూర్తి స్పీడ్ తో పోతోంది.

ఉన్నట్టుండి రామం 'సూర్యం! ఇన్నాళ్ళు ఎక్కడున్నావో నీ ఆరోగ్యం ఎందుకిలా అధ్వాన్నమయింది' అని ప్రశ్నించాడు.

సూర్యం ఆ ప్రశ్నలకు ఆశ్చర్యపోలేదు. తాపీగా జేబులోంచి సిగరెట్ పేకెట్ తీసి రామంకి ఒక సిగరెట్ ఆఫర్ చేసి తానొకటి వెలిగించుకొన్నాడు. హేబిట్ తాకిపోయినా సూర్యం మాట కొట్టేయకూడదనే వుద్దేశంతో రామం సిగరెట్ వెలిగించాడు.

కొద్దిక్షణాలు గడిచాయి. సూర్యం తృప్తిగా పొగ పీల్చి రామం వైపు తిరిగాడు. అతని కళ్ళ ముందు గతం మెదిలింది.

* * *

'రామం! అవివేకంతో బంగారు బాటను తప్పిన బాటసారిని. నేను చదువుకొంటుండే సమయంలో నా హితాన్ని కోరుకొనే వాళ్ళంతా అహితులుగానే కనిపించేవారు. నీతో స్నేహం చేయమని అక్క అస్తమానం పట్టుబడుతుండేది. నీతో నేను స్నేహం చేసివుంటే నాకీ హీనస్థితి వచ్చేది కాదేమో. నా మూర్ఖత్వం నా జీవితాన్ని నాశనం చేసింది. అంతానికి వచ్చేటప్పటికి నాకు కనువిప్పు కలిగింది. అమ్మ అక్కలుండి దిక్కుమాలిన చావు చావడానికి నాకు మనస్కరించలేదు. నన్ను క్షమించమని వాళ్ళను వేడుకొంటాను. అందుకే నా యీ ప్రయాణం.

'...ఆ రోజు నాకింకా జ్ఞాపకమే. అది

కావలెను

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్ షీట్లు ప్రసిద్ధి చెందినది. వాడిన ప్రతివారూ మెచ్చుకొంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజెంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, తమ విరామకాలమును వ్యర్థం చేయక మా బెడ్ షీట్లు, జంకాళాలకు ప్రతినిధిగా వుండి మంచి లాభము పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

______ : వివరములకు : ______

Jayanthi Textiles

P. B. No. 5 BHAVANI-638 301.

మరచి అమ్మ నిద్రపోతోంది. అంతవరకూ పాడు ఆలోచనలతో నాకు నిద్రపట్టలేదు. మంచం దిగి అమ్మ మంచం దగ్గరకు వెళ్ళాను. అమ్మ మెడలో గొలుసు తళతళ లాడుతుంది. మెల్లిగా గొలుసు మెడనుండి తప్పించాను. అక్కడ క్షణం నిలబడకుండా గబగబ గడప దిగి వీధిలోకి వచ్చేశాను. వీధంతా నిర్మానుష్యంగా వుంది. ఏవో దూర ప్రాంతాలకు పోవాలన్న నిర్ణయానికి అంతకుముందే వచ్చేశాను. గబగబ రైల్వేస్టేషన్ని చేరుకొని అప్పుడే బయలుదేరి పోతున్న రాయపూర్ పాసింజర్ ట్రైన్ ఎక్కిపోయాను. గొలుసమ్మి రాయపూర్లో కొన్నాళ్ళు గడిపేను. తరువాత కలకత్తా చేరాను.

'అక్కడ సజీవంగా వున్న నా అమ్మను అక్కను చనిపోయినట్టు చెప్పి ఒక ద్రాక్షతోట యజమాని ప్రాపును ఎలాగో సంపాదించాను. కష్టపడి పనిచేయడం వల్ల అతని విశ్వాసాన్ని చూరగొన్నాను. వ్యాపారం నాపరం చేశాడు. లాభాలు బాగానే ఆర్జించి పెట్టాను. నా చేతి నిండా డబ్బు ఆడుతుండేది. కాని...' ఉద్వేగంగా చెప్పుకుపోతున్న సూర్యంకి అలసట కలిగింది. ఆపై దగ్గు తెరవచ్చింది. ఉక్కిరి బిక్కిరి రొతూ కిటికీ అద్దం విప్పేసి తల బయట పెట్టి భళ్ళున వాంతి చేసుకొన్నాడు. పెదవంతా జిగటయింది రక్తంతో. రామం దృష్టిన పడకుండా చప్పున తుడిచేసుకొన్నాడు మఫ్లర్‌తో. నీరసగా సీటు వెనక్కి జారిగిల్లబడ్డాడు మాట్లాడబోతూ వెక్కిళ్ళతో ఆగిపోతున్నాడు. చుట్టూరా వున్న ప్రయాణికులు హడలెత్తిపోయారు! రామం సంగతి వేరే చెప్పక్కర్లేదు, సూర్యం తలను గుండెమీద చేర్చుకొని వూరడించ సాగాడు. కొంతసేపటికి సూర్యం తెప్పరిల్లి రామంకేసి చూస్తూ 'ఈ ట్రైన్‌లో మాత్రం నా ప్రాణం పోదు, నువ్వేం భయపడకు రామం!' జీవంలేని నవ్వు నవ్వేడు.

(సశేషం)

★

Estd. 1957 Phone: 373



ఎల్లప్పుడూ......

మా ప్రసిద్ధి చెందిన,

♦ జంకాళాలు, ♦ బెడ్ షీట్లనే

ఉపయోగించండి.

ఆంధ్రప్రదేశంలో, మా ప్రతినిధిగా చేయుటకు సమర్థులైనవారి నుంచి దరఖాస్తు కోరబడుచున్నాము.

: వివరములకు :

**Rainbow Industrials**

P. B. No. 261 :: BHAVANI-638 302.